జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి | సోమవారం 28 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 65 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com




# కొత్తగా 41 బార్లకు దరఖాస్తుల ఆహ్వానం

- నేటి నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తుల స్వీకరణ
- దరఖాస్తుకు రూ.లక్ష రుసుము



హైదరాబాద్

క్యూర్ ఏరియా పరిధిలో 2బీ బార్లు 14, మిగిలిన మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో 27 కలిపి మొత్తం 41 బార్ల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. రూ.లక్ష రుసుముతో ఈనెల 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. క్యూర్ ఏరియా, కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు, మున్సిపాలిటీల్లో శివారు గ్రామాల విలీనంతో పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్తగా 2బీ బార్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. గ్రేటర్ హైదరాబాద్ జిల్లాలోని 2బీ బార్లకు రూ.44 లక్షలు, నిజామాబాద్ బోధన్ బార్‌కు రూ.42 లక్షలు, మిగిలిన 2బీ బార్లకు రూ.30 లక్షలు సంవత్సరానికి ఎక్సైజ్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని ఎక్సైజ్ శాఖ పేర్కొంది. గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి పరిధిలోని 14 బార్లకు సంబంధించిన దరఖాస్తులను అబ్కారీ భవన్ కమిషనర్ కార్యాలయంలో, ఆయా డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలల్లోనూ దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఎక్సైజ్ శాఖ కల్పించింది. మిగిలిన జిల్లాల్లోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో బార్లకు దరఖాస్తులను ఆయా ఉమ్మడి జిల్లాల డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలతోపాటు కమిషనర్ కార్యాలయంలోనూ, డీపీఈఓ కార్యాలయాల్లోనూ సమర్పించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ తెలిపారు. సైబరాబాద్ డిప్యూటీ కమిషన్ పరిధిలోని అలియాబాద్‌లో ఒకటి, మూడు చింతలపల్లి ఎల్లంపేట మున్సిపాలిటీలో రెండు చొప్పున 2బీ బార్లకు సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలోనూ, కుత్బుల్లాపూర్ డీపీఈఓ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తారు.

## బహుజన రాజ్యాధికార సమరభేరిని విజయవంతం చేద్దాం



**అబ్దుల్లాపూర్ మెట్టు, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా అక్టోబర్ 9న బడంగ్‌పేట్‌లో నిర్వహించనున్న 'బహుజన రాజ్యాధికార సమరభేరి సభ'ను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార మల్లేష్ పిలుపునిచ్చారు. శనివారం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పెద్దఅంబర్‌పేట్ డివిజన్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్యార మల్లేష్ మాట్లాడుతూ.. బహుజన కులాలకు రాజ్యాధికార రుచి చూపించిన మహోన్నత నాయకుడు మాన్యవర్ కాన్షిరాం అని పేర్కొన్నారు. ఆయన 20వ వర్ధంతిని పురస్కరించుకుని బహుజన రాజ్యాధికార సాధన లక్ష్యంతో నిర్వహిస్తున్న సమరభేరి సభకు బహుజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బహుజనుల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఈసీ మెంబర్ చిత్రం కృష్ణ, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఇన్‌చార్జి బంగారీగల్ల మహేందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యంజాల ప్రహ్లాద్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు వద్దిగల్ల బాబు, కుంట్లూర్ డివిజన్ అధ్యక్షులు నల్ల పరమేష్, గట్టు నరసింహ, జోగు

## కొడుకు చావునూ రాజకీయం చేయొద్దు!



- వదంతులతో మా కుటుంబాన్ని మరింత మనోవేదనకు గురిచేస్తున్నారు
- మృతుడి తల్లి జయమ్మ ఆవేదన.. ఎరుకల సంఘాల నేతల మండిపాటు

## ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ని తొలగించాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ**

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే ఆ బాధ్యతల నుండి తప్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ భాగంగా దేశ పౌరుల ఓట్లు తొలగించే విషయంలో ఆయనతో పాటుగా ఉన్న ఇద్దరు కమిషనర్ల అభిప్రాయా అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా మొండి వైఖరితో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరించిన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను ఆ తొలగించాలని సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్ అధ్యక్షతన ఆదివారం నాడు పెద్ద అంబర్పేట డివిజన్ కేంద్రం లోని కళ్లెం బాల్



# బహుజన రాజ్యాధికార సమరభేరిని విజయవంతం చేద్దాం

**అబ్దుల్లాపూర్ మెట్టు, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా అక్టోబర్ 9న బడంగ్‌పేట్‌లో నిర్వహించనున్న 'బహుజన రాజ్యాధికార సమరభేరి సభ'ను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార మల్లేష్ పిలుపునిచ్చారు. శనివారం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పెద్దఅంబర్‌పేట్ డివిజన్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్యార మల్లేష్ మాట్లాడుతూ.. బహుజన కులాలకు రాజ్యాధికార రుచి చూపించిన మహోన్నత నాయకుడు మాన్యవర్ కాన్షిరాం అని పేర్కొన్నారు. ఆయన 20వ వర్ధంతిని పురస్కరించుకుని బహుజన రాజ్యాధికార సాధన లక్ష్యంతో నిర్వహిస్తున్న సమరభేరి సభకు బహుజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బహుజనుల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం



ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఈసీ మెంబర్ చిత్రం కృష్ణ, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఇన్‌చార్జి బంగారీగల్ల మహేందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యంజాల ప్రహ్లాద్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు వద్దిగల్ల బాబు, కుంట్లూర్ డివిజన్ అధ్యక్షులు నల్ల పరమేష్, గట్టు నరసింహ, జోగు స్వామి, ఎర్ర సురేష్, అశోక్, బంటి, లింగాల నాగరాజు, చిత్రం బాల్‌రాజ్, పంగ శ్రీశైలం, బి. రాజ్‌కుమార్, బొర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తాగునీటి సరఫరాలో మంజీరా కీలకం

## ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ చైర్మన్ ప్రొఫెసర్ మణికొండ వేదకుమార్

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** నది కేవలం నీటి ప్రవాహం కాదని, తాగునీరు, సాగు, భూగర్భ జలాలు, ప్రకృతి, ప్రజల జీవనంతో ముడిపడి ఉందని, నదిని అర్థం చేసుకోవడమే పరిరక్షణకు తొలి అడుగు అని ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్(ఎఫ్‌బీహెచ్) చైర్మన్ ప్రొఫెసర్ మణికొండ వేదకుమార్ అన్నారు. హైదరాబాద్ తాగునీటి సరఫరాలో మంజీరా కీలకమని తెలిపారు. ప్రపంచ నదుల దినోత్సవం సందర్భంగా ఎఫ్‌బీహెచ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు, నదీ పరిరక్షణ ఆసక్తిపరులు సింగూరు ప్రాజెక్టును సందర్శించారు. మంజీరా నది, ఆయకట్టు, తాగునీటి సరఫరా, ప్రాజెక్టు చరిత్రను పరిశీలించారు. ఈ సందర్భంగా వేదకుమార్ మాట్లాడుతూ వరల్డ్ రివర్స్ డే చైర్ మార్క్ ఏంజెలో ఇమెయిల్ ద్వారా శుభాకాంక్షలు తెలిపి ఫోరం కృషిని అభినందించారని పేర్కొన్నారు. సింగూరు డ్యామ్ డిప్యూటీ ఈఈ మధుసూదన్ ప్రాజెక్టు నిర్మాణం, 29.9 టీఎంసీల జలాశయ సామర్థ్యం, తాగు-సాగునీటి సరఫరా, విద్యుత్ ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఇంజనీర్ నాగేంద్ర మిషన్ భగీరథ నీటి సరఫరా



వ్యవస్థను వివరించారు. పాల్గొన్నవారు పురావస్తు శాఖ ఓపెన్ మ్యూజియంలోని వీరగల్లులు, శిల్పాలను పరిశీలించారు. మ్యూజియం నిర్వహణ బాధ్యత దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ తీసుకుంటుందని తెలిపారు. పురావస్తు శాఖ డైరెక్టర్ ప్రొ.అర్జునరావు, డిప్యూటీ ఈఈ మధుసూదన్‌కు వేదకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీహెచ్ కార్యదర్శి శోభా సింగ్, సభ్యులు వేణుగోపాల్, సుభాష్ రెడ్డి, రామరాజ్, కట్టా ప్రభాకర్, జేబీఆర్ గ్రూపు అధ్యాపకులు మౌనిక యాదవ్, గంగారాం సింగ్, సుధీర్ కుమార్, హరినాథ్, విద్యార్థులు, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ప్రతినిధులు, ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, నదీ పరిరక్షణ ఆసక్తిపరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ప్రజా హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆదిభట్ల సర్కిల్--15 డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని ఆదిభట్ల సర్కిల్--15 రాగన్నగూడ కార్యాలయంలో ఆదివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజా జీవితంలో నిజాయితీ, నిబద్ధతకు ప్రతీకగా నిలిచారని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం కృషి చేశారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. తెలంగాణ సమాజం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని డీసీ సత్యనారాయణ రెడ్డి




పేర్కొన్నారు. ప్రజాసేవలో ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి డీసీ సత్యనారాయణ రెడ్డి, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ శ్రీనివాసులు, కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలి

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం

## భాస్కరాచారి ఆధ్వర్యంలో 150 మంది విశ్వకర్మ కులస్తుల విజ్ఞప్తి

**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో విశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ విశ్వబ్రాహ్మణులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కోరారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ అధ్యక్షుడు సిహెచ్.భాస్కరాచారి ఆధ్వర్యంలో సుమారు 150 మంది విశ్వకర్మ కులస్తులు ఆదివారం మునగనూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణుల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు శాశ్వత వేదిక అవసరమని భాస్కరాచారి ఎమ్మెల్యేకు వివరించారు. వివాహాలు, సమావేశాలు, ఆత్మీయ కార్యక్రమాలు, కుల సంఘ సమావేశాలు నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాల్ ఎంతో అవసరమని తెలిపారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లో విశ్వబ్రాహ్మణుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### స్థల పరిశీలనకు ఎమ్మెల్యే ఆదేశం

విశ్వబ్రాహ్మణుల వినతిపై స్పందించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి.. అబ్దుల్లాపూర్‌మెట్ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్‌కు విశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే సంబంధిత అధికారులు ఈ అంశంపై చొరవ తీసుకుని సాధ్యమైన స్థలాలను పరిశీలించాలని సూచించినట్లు



భాస్కరాచారి తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించి కేటాయించే ప్రక్రియలో స్థానిక రెవెన్యూ అధికారులు సహకరించాలని కోరుతూ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సంబంధిత తహసీల్దార్‌కు లేఖ ద్వారా సూచించినట్లు తెలిపారు. దీంతో విశ్వబ్రాహ్మణుల చిరకాల కోరిక నెరవేరుతుందనే ఆశాభావాన్ని సంఘం ప్రతినిధులు వ్యక్తం చేశారు.

### స్థానిక నాయకులకూ వినతి

కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు సహకరించాలని మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుర్ర చంద్రంగౌడ్, వార్డు నంబర్ మహేందర్ తదితర స్థానిక నాయకులను విశ్వకర్మ కులస్తులు కోరారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి స్థలం కేటాయింపునకు కృషి చేసిన సిహెచ్.భాస్కరాచారికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కరాచారితో పాటు యు.మధుసూదనాచారి, వి.రాజేంద్రచారి, ఎస్.రాజమౌళిచారి, వి.చంద్రయ్యాచారి, ఎస్.సత్తయ్యాచారి, ఎస్.సురేంద్రచారి, దినేష్‌చారి, కృష్ణచారి, శ్రవణ్‌చారి తదితరులతో పాటు సుమారు 150 మంది విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులస్తులు పాల్గొన్నారు.

# హనుమాన్ యూత్ క్లబ్ గణనాథుని లడ్డూకు రూ.1.63 లక్షల ధర!



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని పిగ్లీ పూర్ గ్రామంలో హనుమాన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుని లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. భక్తుల సమక్షంలో జరిగిన వేలం పాటలో బందేల శేఖర్--కళ్యాణి దంపతులు రూ.1,63,001లకు గణనాథుని లడ్డూను దక్కించుకున్నారు. వేలం పాటలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని చాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాల్లో లడ్డూ వేలం పాటకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. భక్తిశ్రద్ధలతో గణనాథునికి సమర్పించిన లడ్డూను వేలంలో దక్కించుకోవడం శుభప్రదంగా భావిస్తారని తెలిపారు. వేలం ద్వారా వచ్చే మొత్తాన్ని గ్రామాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించుకునేలా యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. గ్రామంలో పండుగలను ఐక్యత,సోదరభావంతో నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందని,ఇలాంటి కార్యక్రమాలు గ్రామ ప్రజల మధ్య మరింత సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. లడ్డూ వేలం పాటలో అత్యధిక ధరకు లడ్డూను దక్కించుకున్న బందేల శేఖర్--కళ్యాణి దంపతులను సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, హనుమాన్ యూత్ క్లబ్ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు,గ్రామస్తులు

# ఘనంగా నరసింహారెడ్డి కళాశాలల చైర్మన్ జన్మదిన వేడుకలు



**మేడ్చల్, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ జిల్లా మైసమ్మగూడలోని నరసింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాలల చైర్మన్ జె. నరసింహారెడ్డి 78వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, కళాశాల యాజమాన్యం, ఉద్యోగులు, అధ్యాపకుల



సమక్షంలో నరసింహారెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పలువురు ప్రముఖులు, కళాశాల సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ జె. త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ.. చైర్మన్ నరసింహారెడ్డి విద్యారంగంలో ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న సేవలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నరసింహారెడ్డి విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, అవసరమైన వసతులు కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్యాసంస్థలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. చైర్మన్ నరసింహారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ జె. త్రిశూల్ రెడ్డి, ట్రెజరర్ జె. త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా. ఎ. మోహన్, కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్. లోకనాథం, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను, తెలంగాణ కోసం ఆయన పడిన తపనను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పులిపాటి పాండు, పులిపాటి బాల్‌రాజ్ , వర్కల శ్రీరాములు, ఆంజనేయులు, కృష్ణ, రమేష్, వడిచర్ల వెంకటేష్, శ్రీను, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవం 2026

**యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు వ్యాసరచన ప్రత్యుత్తరం చిత్రలేఖనం పోటీలు**

**ఉప్పల్,సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:** ప్రపంచ పర్యాటక దినోత్సవం 2026 ను పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని యువ టూరిజం క్లబ్బు విద్యార్థులకు జిల్లా స్థాయిలో వ్యాసరచన పత్రుత్వం చిత్రలేఖనం పాటలు పోటీలు నిర్వహించడం జరిగింది. డిజిటల్ డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడ్ డిజైన్ టూరిజం అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి ఎంపికైన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు అవగాహన కల్పించడం వారిలో సృజనాత్మకను వెలికి తీయడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశం అని అధికారులు తెలిపారు భవిష్యత్తులో పర్యాటక రంగం అభివృద్ధిలో ఇప్పుడు ఉన్న యువత సరియైన మార్గ నిర్దేశంలో వారి యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని తెలియపరిచారు మన జిల్లాలో కీసర రామలింగేశ్వర స్వామి దేవాలయము షామీర్పేట చెరువు కండ్లకోయ ఆక్సిజన్ పార్కు జీనం వ్యాలీ మరికొన్ని ప్రముఖ దేవాలయాలు తో హైదరాబాదుకు చాలా దగ్గరగా ఉండి పర్యాటకులను విశేషంగా ఆకర్షించడానికి మంచి అవకాశాలు ఉన్నాయని ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జిల్లా ఉన్నత అభివృద్ధికి అందరూ సహకరించాలని అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ తెలియపరిచారు. ఆదివారం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ టూరిజం దినోత్సవం లో భాగంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు నేరేడుమెట్ ఇతర జిల్లా పరిషత్ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి ఆదిలాబాద్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాల నుండి విద్యార్థులు తయారుచేసిన కాన్వాస్ పెయింటింగ్ ప్రత్యేక




ఆకర్షణగా నిలిచాయి 9,10 తరగతిలోని విద్యార్థులు అద్భుతమైన ప్రతిభా పాటవాలు చూపిస్తూ పెయింటింగ్స్ పర్యావరణము టూరిజం వంటి అంశాలపై ప్రదర్శించిన చిత్రకళ అత్యంత అద్భుతంగా ఉన్నట్లు అందరూ కొనేయాడారు, భవిష్యత్తులో జిల్లాలో గల పర్యాటక ప్రాంతాల ను చిత్రకళ లో తయారుచేసి వాటిని రాష్ట్రస్థాయిలో ఆర్ట్ గ్యాలరీ లలో ప్రదర్శించే విధంగా తగిన తర్ఫీదునుఇప్పించవలసినదిగా సంబంధిత ప్రిన్సిపాల్ కు అదనపు కలెక్టర్ సూచించారు అనంతరం పోటీలో పాల్గొన్న అందరు విద్యార్థుల కు ప్రథమ ద్వితీయ, తృతీయ, బహుమతులతో పాటు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు అదనపు కలెక్టర్ యొక్క చిత్రపటాన్ని గీసి విద్యార్థులు అదనపు కలెక్టర్ కు బహుమతి గా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం నోడల్ అధికారి సాంబశివరావు జిల్లా



విద్యాధికారిని రేణుక ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కిషన్ టూరిజం అధికారి దామోదర్ లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్ డిపిఎం అభిలాష్ రావు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కాలేజీల ప్రిన్సిపాల్సు విద్యార్థుల్ని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ని తొలగించాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ**

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే ఆ బాధ్యతల నుండి తప్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్ఐఆర్ భాగంగా దేశ పౌరుల ఓట్లు తొలగించే విషయంలో ఆయనతో పాటుగా ఉన్న ఇద్దరు కమిషనర్ల అభిప్రాయా అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా మొండి వైఖరితో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరించిన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను ఆ తొలగించాలని సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్ అధ్యక్షతన ఆదివారం నాడు పెద్ద అంబర్పేట డివిజన్ కేంద్రం లోని కళ్లెం బాల్ రెడ్డి గార్డెన్ నుండి చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి లు హాజరయ్యారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి రవీంద్ర చారి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ రాజ్యాంగ బద్ధంగా,స్వయం ప్రతిపత్తి కలిగిన వ్యవస్థని అది ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా రాజ్యాంగబద్ధంగా,చట్ట బద్ధంగా వ్యవహరించాల్సింది మరిచి ప్రధాన కమిషనర్ అయిన జ్ఞానేష్ కుమార్ బిజెపికి,ఆర్ఎస్ఎస్ కి ఏజెంట్ గా వ్యవహరిస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడిచాడని మండిపడ్డారు.దేశ పౌరుల ఓటుని తొలగించే విషయంలో తోటి కమిషనర్ల అభ్యంతరాలను పట్టించుకోకుండా మెజారిటీ అభిప్రాయాన్ని గౌరవించకుండా కేంద్ర ప్రభుత్వానికి బంటుగా మోడీ కనుసన్నల్లో పనిచేస్తూ 12 కోట్ల దేశ పౌరుల ఓట్లని




తొలగించడం అప్రజాస్వామికమని అన్నారు.వెంటనే తొలగించిన ఓట్లని ఓటరు జాబితాలో చేర్చాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన పార్లమెంటు సమావేశం నిర్వహించి భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ బాధ్యత నుండి జ్ఞానేశ్ కుమార్ ను తొలగించడం కొరకు తీర్మానం చేసి రాష్ట్రపతికి ఉత్తర్వులు పంపాలని డిమాండ్ చేశారు.లేకపోతే భారత ఎన్నికల సంఘం పైన దేశ ప్రజలు పూర్తిగా విశ్వాసాన్ని కోల్పోతారని హెచ్చరించారు. ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ నల్లధనం పేరుతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ నోట్లని దొంగతనం చేస్తే ఎస్ఐఆర్ పేరుతో జ్ఞానేశ్ కుమార్ ఓట్లని దొంగిలించి బీజేపీ కి మేలు చేస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడిచాడని అన్నారు. సుప్రీం కోర్టు తో పాటుగా స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమిషన్ రాజ్యాంగనికి కట్టుబడి నడుచుకోవాలని లేకపోతే దేశ ప్రజలు ఈ వ్యవస్థలపైన నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయని అవి మరింత ఉధృతం కాకముందే ఆ పదవిలో నుండి జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్,మెట్టు మండల సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహా,బిఓసి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్,మండల కార్యవర్గ సభ్యులు పొన్నాల యాదగిరి,చిర్ర శేఖర్,కాటి అరుణ,వట్టి నవనీత,పేరాల గోపి,భూక్యా వినోద్ నాయక్,అలివేల,సుజాత,శోభన్ బాబు,గణేష్,రాము,శ్రీను, రమేష్ నాయక్,బిచ్చు నాయక్,వీరేష్,గణేష్ శంకర్ నాయక్,వెంకట్ నాయక్, యాదగిరి, సరిలాల్,కావేరి,సంధ్య, ప్రియా,అన్నపూర్ణ,అనిల్,రేణుక,వీణ,శైలజ,అనూష,లక్ష్మి మరియు ప్రజా,విద్యార్థి,యువజన, కార్మిక,మహిళ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం గ్రాండ్ సక్సెస్ మీట్

**ముఖ్యఅతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**భవిష్యత్ వైద్యులుగా ఎదుగుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి** :మెడికల్ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో నిర్వహించిన"గ్రాండ్ సక్సెస్ మీట్ 2026"కార్యక్రమం ఆదివారం నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. "టూగెథెర్ వీ హెల్త్ టుమారో ఫ్యూచర్ డాక్టర్స్ బిల్డింగ్ ఏ హెల్తయర్ టుమారో" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైద్య విద్యలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను అభినందించారు భవిష్యత్ వైద్యులుగా ఎదిగి సమాజానికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల కృషి, ప్రోత్సాహం ఎంతో కీలకమని పేర్కొన్నారు.వైద్య రంగంలో తెలంగాణ విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా తమ వృత్తిలో నిబద్ధతతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ అసోసియేషన్ అఫ్ మెడికల్ స్టూడెంట్స్ -- తెలంగాణ స్టేట్ ప్రతినిధులు, మెడికల్ విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు ఘనంగా




**అల్వాల్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** అల్వాల్ అంబేద్కర్ నగర్ కాలనీలో కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, ప్రజా గాయకుడు గద్దర్ విగ్రహాల వద్ద ఈ కార్యక్రమాన్ని గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షుడు సీ.ఎల్. యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ప్రజా సేవలు, సామాజిక సమానత్వం, తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీహెచ్ఎంసీ మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు గొట్టిముక్కల జ్యోతి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షుడు సీ.ఎల్. యాదగిరితో పాటు అధ్యక్షుడు జీ. రాజయ్య, కోశాధికారి దప్పు ఆనంద్, టి. కృష్ణ, కే. శ్రీనివాస్, వసుకుల సుధాకర్, శివశంకర్, నర్సమ్మ, ఉష, భాగ్యమ్మ, జగన్నాథం, చంద్రశేఖర్, వెంకటేష్ గౌడ్, వెంకటేష్, మూర్తి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఫార్మా రైతుల నిరసన

**ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు**

**నిరసనలో రైతులంతా కదం తొక్కాలి గళం విప్పాలి**

**తండోపతండాలుగా రైతులంతా నిరసనకు తరలాలి**



**యాచారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** ఫార్మా భూ బాధిత రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడానికి బాధిత రైతులంతా నిరసన తెలిపేందుకు సన్నద్ధం కావాలని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాటం కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. నేడు ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద నిర్వహించ తలపెట్టిన ఫార్మా రైతుల నిరసనలో ఫార్మా బాధిత రైతులంతా తండోపతండాలుగా తరలిరావాలని కమిటీ సభ్యులు చెప్పారు. ఉదయం 10 గంటలకు నిరసన జరగనుందని చెప్పారు. నిషేధిత జాబితాలో నుంచి రైతుల భూములు తొలగించి ఆన్లైన్లో నమోదు చేయడం, కోర్టు ఆర్డర్ ప్రకారం రైతు కూలీలకు న్యాయం చేయడం, భూములు ఇచ్చిన పట్టా, అసైన్మెంట్ రైతులందరికీ ప్లాట్ల కేటాయింపు, ప్రధానంగా ఫార్మాసిటీ జీవో రద్దు ఇతర సమస్యలపై నిరసన ఉంటుందన్నారు. మరోవైపు అన్ని హామీలు అమలు అయ్యేవరకు గ్రామాల్లో ఫార్మా పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రాజెక్టులు చేపడితే ప్రజల అనుమతి తీసుకోవాలన్నారు. సమస్యలన్నిటి నేపథ్యంలో జరిగే నిరసనలో నాలుగు గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# చేవెళ్లలో 'బార్'కు బిగ్ ఛాన్స్!

**కొత్త 2బీ బార్ ఏర్పాటుకు నోటిఫికేషన్**

**మొయినాబాద్‌లో రెండు రాష్ట్రవ్యాప్తంగా 41 బార్లకు అనుమతులు**

**రూ.లక్ష దరఖాస్తు ఫీజు**

**చేవెళ్ల సెప్టెంబరు 27(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా 2బీ బార్ ఏర్పాటు




చేసుకునేందుకు అవకాశం వచ్చింది. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా కొత్త 2బీ బార్ల ఏర్పాటుకు ముందస్తు అనుమతి కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 41 కొత్త బార్లకు అవకాశం కల్పించగా.. ఇందులో చేవెళ్లలో ఒకటి, మొయినాబాద్‌లో రెండు బార్లు ఉన్నాయి. తెలంగాణ ఎక్సైజ్ రూల్స్--2005 ప్రకారం ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలి. ఒక్కో దరఖాస్తుకు రూ.లక్ష ఫీజు చెల్లించాలి. ఈ రుసుము తిరిగి చెల్లించబడదు. దరఖాస్తులను కార్యాలయ పని దినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తారు. అక్టోబర్ 12 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించేందుకు గడువు ఉంది. అర్హత కలిగిన దరఖాస్తుదారుల ఎంపికను అక్టోబర్ 16న ఉదయం 11 గంటలకు లాటరీ ద్వారా నిర్వహించనున్నారు.

**ఈ కార్యాలయాల్లో దరఖాస్తు..**

జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, ఫ్యూచర్ సిటీ కార్యాలయం, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, రంగారెడ్డి డివిజన్ కార్యాలయం, కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం, అబ్కారి భవన్, నాంపల్లి, హైదరాబాద్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చు. అర్హతలు, నిబంధనలు, అవసరమైన పత్రాల వివరాలను నోటిఫికేషన్‌లో పరిశీలించాలని అధికారులు సూచించారు.

# నిరంతరం ప్రజల కోసం పాటుపడే వ్యక్తి శేఖర్ రెడ్డి

**గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా**

**కొత్తూరులో శేఖర్ రెడ్డికి భారీ గజమాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన దయానంద్ గుప్తా**

**కొత్తూరు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** నిరంతరం ప్రజల కోసం పాటుపడే వ్యక్తి శేఖర్ రెడ్డి అని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్తా భారీ గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో, ఆనందం, ఐశ్వర్యం,విజయాలతో నిండి మీ జీవితం సుఖసంతోషాలతో కళకళలాడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్,గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్ధు గౌడ్, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్,మండల్ వైస్ ప్రెసిడెంట్ మల్లేష్, పిఏసిఎస్ డైరెక్టర్ గుండు కుమార్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల్ అధ్యక్షుడు అరవింద్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల్ వైస్ ప్రెసిడెంట్ కాసారం దయాకర్,డీలర్



రాజు,మైలారం విశాల్, మైలారం సంపత్,రాములు, గుండు సతీష్,మోడీ జంగయ్య,మోడీ శేఖర్,వార్డు సభ్యులు గట్టు లక్ష్మి చంద్రయ్య,మైలారం కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఈద్గా కమాన్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి : కాప్రా లో నూతనంగా నిర్మించిన న్యూ ఈద్గా కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై నూతన ఈద్గా కమాన్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ హోంమంత్రి జనాబ్ మహమూద్ అలీ సాహెబ్, కెనడా ఎన్ఆర్ఐ అఫ్సర్ సయ్యద్, ఈద్గా కమిటీ చైర్మన్ మొహమ్మద్ ఖాజా బద్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా కమాన్ నిర్మాణానికి కృషి చేసిన కమిటీ సభ్యులు, సలహాదారులను అభినందించారు.కార్యక్రమంలోబి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ మొహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, మొహమ్మద్



తాహిర్, మొహమ్మద్ తాజుద్దీన్, మొహమ్మద్ మహబూబ్ ఖాన్, మొహమ్మద్ మక్బూల్ సాహెబ్, రహీమ్, సయ్యద్ సబీర్ అలీ, మొహమ్మద్ రఫీక్, మొహమ్మద్ సలీం, అబ్దుల్ హకీమ్,



ఇమ్రాన్ బాయ్, మొయిస్ పాషా, ఎస్.ఎం. జీలానీ తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు చావునూ రాజకీయం చేయొద్దు!

**వదంతులతో మా కుటుంబాన్ని మరింత మనోవేదనకు గురిచేస్తున్నారు**

**మృతుడి తల్లి జయమ్మ ఆవేదన..**

**ఎరుకల సంఘాల నేతల మండిపాటు**

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** "నా కుమారుడి మరణాన్ని కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయం చేస్తూ.. ఇప్పటికే పుట్టెడు దుఃఖంలో ఉన్న తమ కుటుంబాన్ని మరింత మనోవేదనకు గురిచేస్తున్నారు. తన కుమారుడి మృతిపై తమకు ఎవరిపైనా ఎలాంటి అనుమానం లేదు" అని మృతుడు కూరకుల రాజేష్ తల్లి జయమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. మన్సూరాబాద్ గణేష్‌నగర్‌లో నివాసం ఉంటూ డెలివరీ బాయ్‌గా పనిచేసిన రాజేష్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. రాజేష్ మృతిపై వస్తున్న వదంతులు, ఆరోపణల నేపథ్యంలో ఎరుకల సంఘాల నాయకులతో కలిసి శనివారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయమ్మ మాట్లాడారు. పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ మనవడి వల్ల తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడంటూ వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. తన కుమారుడు స్వయంకృత కారణాలతోనే మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ విషయంలో ఎవరిపైనా తనకు అనుమానం లేదని తెలిపారు. 'డబ్బులకు అమ్ముడుపోయానంటూ ఆరోపిస్తున్నారు'
తమ ఎరుకల కులానికి చెందిన వివిధ సంఘాల నాయకులు తనను సంప్రదించి, రాజేష్ మృతిపై ఏమైనా అనుమానాలు ఉంటే తమకు చెప్పాలని, న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారని జయమ్మ తెలిపారు. అయితే తన



కుమారుడి విషయంలో ఎవరిపైనా అనుమానం లేదని వారికి స్పష్టం చేసినట్లు చెప్పారు. తమ కష్ట సమయంలో అండగా నిలిచిన ఎరుకల సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొందరు గిరిజన నాయకులు రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. తాను ప్రలోభాలకు లొంగి డబ్బులకు అమ్ముడుపోయానంటూ చేస్తున్న ఆరోపణలు తనను తీవ్రంగా మానసికంగా వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "కుమారుడిని కోల్పోయిన తల్లి ఇలాంటి ఆరోపణలు ఎదుర్కోవాలని కోరుకుంటుందా? ఇకనైనా పేదల చావులను రాజకీయాల్లోకి లాగొద్దు" అని ఆమె వేడుకున్నారు.

**పేదల కన్నీళ్లతో రాజకీయాలు వద్దు**

ఆల్ ఇండియా ఎరుకల కుల వృత్తుల సంఘం జాతీయ అధ్యక్షుడు కందాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాజేష్ మృతి విషయం తెలిసిన వెంటనే అతడి తల్లి, కుటుంబ సభ్యులను కలిసి పరిస్థితిని తెలుసుకున్నామని తెలిపారు. రాజేష్ మృతిపై ఎవరిపైనైనా అనుమానాలు ఉంటే న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చామని చెప్పారు. అయితే తన కుమారుడి విషయంలో ఎవరిపైనా ఎలాంటి అనుమానం లేదని జయమ్మ స్పష్టం చేయడంతో కుటుంబానికి తమ వంతు సహాయంగా బియ్యం, ఇతర నిత్యావసర సామగ్రిని అందించినట్లు తెలిపారు. ఎరుకల కులస్తులను రాజకీయంగా ఎదగనీయకుండా కొందరు నాయకులు కుట్రలు చేస్తున్నారని వెంకటేశ్వర్లు ఆరోపించారు. చివరకు తమ కులస్తుడి మరణాన్ని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని చూడటం సరికాదన్నారు. స్వార్థపూరిత రాజకీయాలతో కులస్తుల కుటుంబాలను రోడ్డున పడేసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణ, ఎరుకల సంఘాల నాయకులు వనం గంగయ్య, కోనేటి నరసింహ, చెర్ల రమేష్, ఉంద్రాతి రవి, దాసరి రామకృష్ణ, కదిరి మారయ్య, చిరుమర్తి శేఖర్, రాయపురం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ ఫోరం 9వ వార్షికోత్సవం

జెండా ఊపి బస్సును ప్రారంభించిన మాజీ రాష్ట్ర కార్యదర్శి నెర్ధం భాస్కర్ గౌడ్



**ఉప్పల్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:** తెలంగాణ ఉద్యమ ఫోరం 9వ వార్షికోత్సవలో ముఖ్య అతిథిగా నెర్ధం భాస్కర్ గౌడ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుడు ఉప్పల్ రింగ్ రోడ్ లోని అంబేద్కర్ కు పూలమాలలు వేసిన అనంతరం జండా ఊపి ఉద్యమకారుల బస్సు యాత్రకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ యాదగిరిగుట్టలోని ఉద్యమ ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి బయలు దేరడం జరిగింది ఈ సందర్భంగానెర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఆత్మగౌరానికి ప్రతిరూపంగా 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రానికి ముందు వరుసలో ఉండి ఉద్యమించిన ఉద్యమకారులను ముఖ్యంగా అమరుల కుటుంబాలు కవులు కళాకారులు ఉద్యోగస్తులు జర్నలిస్టులు ఉద్యమంలో ముందు వరస పోరాట ఫలితమే రాష్ట్రమొచ్చింది ప్రభుత్వాలు పరిపాలిస్తున్నాయి వచ్చిన రాష్ట్రం ఎవరి చేతిలో ఉంది ఏ సంకల్పం గురించి రాష్ట్రమేర్పడిందో నీళ్లు నిధులు నియమకాలు సామాజిక తెలంగాణ ఆ దిశలో వచ్చిన పాలకులు మర్చిపోయారు ముఖ్యంగా రాష్ట్రం రావడానికి ముఖ్య పాత్ర పోషించిన ఉద్యమకారులను మర్చి వారికి రావాల్సిన కనీస గుర్తింపు కూడా వారికి దక్కుతలేదు మరోసారి రాష్ట్ర జ్ఞాపకం చేయడానికి ఉద్యమ కారుల ఫోరం ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ప్రతి అమరుల కుటుంబానికి ప్రతి ఉద్యమకారునికి వచ్చిన రాష్ట్రంలో వారికి రావాల్సిన గుర్తింపుని రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలి అప్పుడే చనిపోయిన అమరులను కుటుంబాలకు న్యాయం జరుగుతుందని అన్నారు

# చదువుకోలేని వయోజనులంతా అక్షరాస్యత సాధించాలి

సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్

ప్రాథమిక అక్షరాస్యత ద్వారానే కనీస జ్ఞానం పెంపు

చదువుకో లేని మహిళలకు చదువుపై అవగాహన

ఉల్లాస్ నవభారత సాక్షరత మూల్యాంకన కార్యక్రమం




**యాచారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** 15 ఏళ్లకు పైబడి అంతకన్నా ఎక్కువ వయసుతో సంబంధం లేకుండా చదువుకోలేని వయోజనులందరినీ అక్షరాస్యులుగా రూపొందించడమే ఉల్లాస్ నవభారత సాక్షరత మూల్యాంకనం ముఖ్య ఉద్దేశమని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ అన్నారు. ఉల్లాస్ నవభారత్ సాక్షరత మూల్యంకనంలో మేడిపల్లి ఎస్సీ ప్రైమరీ స్కూల్లో చదువుకోలేని మహిళలకు చదువుపై అవగాహన కల్పించారు. ప్రాథమిక అక్షరాస్యతను సాధించడం ద్వారా రోజువారి దైనందిన జీవితంలో చదవడం రాయడం లెక్కలు చేయడంలో శిక్షణ ఇచ్చి కనీస జ్ఞానం పొందేలా ఈ పథకం దోహదపడుతుందన్నారు. అందరూ చదువుకోవడం వల్లే అజ్ఞానం వదిలి విజ్ఞానం వైపు అడుగులు వేయాలన్నారు. వయసుతో సంబంధం లేకుండా కనీసం సమాజం గురించి తెలుసుకునేలా అక్షరాస్యత సాధించాలని చదువు వల్లనే జ్ఞానం పెరుగుతుందని చెప్పారు కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, వివోలు కల్లు స్వప్న, రమాదేవి, హైమావతి మహిళలు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాబూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్



**ఉప్పల్ ,సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి :** సెప్టెంబర్ 27ప్ర తెలంగాణ ఉద్యమ ప్రాతఃస్మరణీయులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, పద్మ విభూషణ్ ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ జయంతి వేడుకలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఘనంగా నివాళు లర్పించారు. ?ఈ సందర్భంగా రామంతాపూర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాబూజీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు.?ఈ కార్యక్రమం లో ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పరితపించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాబూజీ అని కొనియాడారు. మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసమే తన పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన గొప్ప త్యాగశీలి అని గుర్తుచేశారు. బహుజన వర్గాల అభ్యున్నతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.?బాబూజీ చూపిన బాటలో నడవడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమం లో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబూజీ విగ్రహానికి నివాళులర్పించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని నివాళు లర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

జి.ఎం.ఆర్ ట్రస్ట్ చైర్మన్ గుడి మధుసూదన్ రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:** తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఉప్పల్, చిలకనగర్ డివిజన్లలో ప్రత్యేక నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. కొండా లక్ష్మణ్ బాపూజీ బహుజన శ్రేయస్సు కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, చేనేత రంగాభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయ మని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చూపిన చొరవ,చేసిన త్యాగాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని తెలిపారు.?బాపూజీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పునరంకితం కావాలని, ఆయన చూపిన పోరాట బాటలోనే మనమందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, బహుజన సంక్షేమం కోసం ఆయన కన్న కలలను నిజం చేసేందుకు కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గుడి మధుసూదన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాపూజీకి నివాళులర్పించారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ ఘన సన్మానం

మన్ కి బాత్ లో అనేక విషయాలు

దేశ ప్రజల ఆలోచన విధానాలు తెలుసుకునే ఒక వేదిక

మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ బంటారం భద్రేశ్వర్



**తాండూరు సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :–** భారత ప్రధాని నరేంద్ర మోడీ 2014 అక్టోబర్ 3న ప్రారంభించిన మన్ కి బాత్ కార్యక్రమంతో ఎన్నో విషయాలు వెలుగులోకి వచ్చాయని బిజెపి సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలో మన్ కీ బాత్ 138 వ ఎపిసోడ్ ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు పలు అంశాలపై చర్చించారు. మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ బంటారం భద్రేశ్వర్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా రేడియో కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న అనేక విశయాలపై ప్రజలతో నేరుగా తెలుసుకోవడం కోసం ఈ కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు యు రమేష్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాలాల మాజీ ఎం పి పి బాలేశ్వర్ గుప్త, బి ఎస్ యన్ ఎల్ డైరెక్టర్ గాజుల శాంత్ కుమార్, జిల్లా కో కన్వీనర్ కృష్ణ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, సీనియర్ నాయకులు పటేల్ విజయ్ కుమార్, ఎస్ ఐ ఆర్ అసెంబ్లీ కన్వీనర్ బందారి శ్రీకాంత్,పట్టణ ప్రధాన కార్యదర్శి మంతటి రాజు, ఉపాధ్యక్షుడు దోమ కృష్ణ, కోట్ల నరేందర్, బబ్లూ,తదితరులు ఉన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

దప్పు ఎల్లమ్మ కు ఘన నివాళి

సర్పంచ్ సీమ సుల్తాన్



**బషీరాబాద్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో ప్రభుత్వ, గ్రామపంచాయతీ కార్యక్రమాల సమాచారాన్ని దప్పు చాటింపు ద్వారా ప్రజలకు చేరవేస్తూ సేవలందించిన వార్డు సభ్యులు దప్పు కాశీనాథ్ దప్పు ఎల్లమ్మ సేవలు చిరస్మరణీయం. మరణం గ్రామానికి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామ అని సర్పంచ్ అన్నారు. వారి కుటుంబానికి సర్పంచ్ సీమా సుల్తానా అబ్దుల్ ఖాలిద్ తరఫున రూ5,000/– ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తమ్మన్న వార్డు సభ్యులు గోవింద్ రాథోడ్, మున్నూరు శమప్ప, దప్పు కాశీనాథ్ అలాగే ఇబ్రహీం, ఖలీల్, ఆసిఫ్ పాల్గొన్నారు.మైల్వార్ గ్రామపంచాయతీ సభ్యుల తరఫున దప్పు ఎల్లమ్మ ఘన నివాళులు తెలిపారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల కీలక పాత్ర: కొప్పుల మహేష్ రెడ్డి

జర్నలిస్టులకు అండగా ఉంటామని హామీ,

జిల్లా మహాసభలో జర్నలిస్టుల సన్మానం





**పరిగి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** సమాజంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లాలో నిర్వహించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే –హెచ్ 143) జిల్లా మహాసభలో తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తారని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగంపై నిర్మాణాత్మక ప్రశ్నలు సంధిస్తూ, పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సాగేందుకు మీడియా కీలక బాధ్యత నిర్వర్తిస్తోందని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడే దిశగా జర్నలిస్టులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజల తరఫున తమ విధులను నిర్వర్తించే పాత్రికేయులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ పార్టీ కూడా సహకరిస్తుందని తెలిపారు. మహాసభ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్ అలాగే యూనియన్ పరిగి డివిజన్ అధ్యక్షులు వి.శ్రీనివాస్ రావు కొప్పుల మహేష్ రెడ్డిని సన్మానించి జ్ఞాపికను అందజేసారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు, సభ్యులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల సమస్యల పై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన యాజమాన్య ప్రతినిధులు



**ఉప్పల్,సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి:** ఉప్పల్ నియోజకవర్గ పరిధి లోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రైవేట్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సైనిక్‌పురిలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భం గా ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల ల నిర్వహణ, విద్యా రంగానికి సంబంధించిన సమస్యలు, యాజమాన్యాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాలపై చర్చించారు.ప్రైవేట్ పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత వరకు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శనీయం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిలుకానగర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బాపూజీ చేసిన పోరాటం, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు,ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్కినేని జయంతి వేడుకల్లో అలరించిన 'ఆ పాట మధురాలు'

'నా ప్రపంచ యానం–నా ఆలోచనలు–నా అనుభవాలు' పుస్తకం ఆవిష్కరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** శ్రీ ధృతి మ్యూజికల్ అకాడమీ, ఇషాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన 'ఆ పాట మధురాలు' సంగీత విభావరి ఘనంగా జరిగింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సాగిన కార్యక్రమంలో 80కి పైగా పాత–కొత్త గీతాలను ప్రముఖ, సీనియర్ గాయనీ గాయకులు ఆలపించారు. ఈ కార్యక్రమంలో రచయిత, విశ్లేషకుడు, సామాజిక సేవకుడు లయన్ పేరి నాగేశ్వరరావు రచించిన 'నా ప్రపంచ యానం–నా ఆలోచనలు–నా అనుభవాలు' పుస్తకాన్ని తెలంగాణ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిండికేట్ బ్యాంక్ మాజీ అసిస్టెంట్ మేనేజర్ కామేశ్వరరావు, పణిగిరి సాయిబాబా టెంపుల్ చైర్మన్ శ్రీనివాస నాయుడు, సమస్త అధ్యక్షుడు కళా జనార్ధన్ మూర్తి, కందాళ శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. నాగేశ్వరరావు–విజయలక్ష్మి దంపతుల సేవా, సాహిత్య కార్యక్రమాలను పలువురు అభినందించారు. వారి మనవరాలు ధృతి(యునైటెడ్ కింగ్‌డమ్), మనవడు ఇషాన్(అమెరికా) ఎనిమిదేళ్ల వయస్సులో పుస్తకానికి ముందుమాట రాయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇటీవల మృతి చెందిన గాయకుడు వడ్లమాని హరికృష్ణకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. గాయకులు పి.వి.రమణమూర్తి, ఎం.బి.రవికుమార్, కళ్యాణి దేశ్‌పాండే, ప్రసన్న విజయ్‌కుమార్, సౌమ్య, సవిత శ్రీ, పేరి నాగేశ్వరరావు–విజయలక్ష్మి దంపతులు గీతాలను ఆలపించి అలరించారు.

# వ్యాయమంతో మానసిక ప్రశాంతత

తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య



**తాండూరు సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :–** వ్యాయామం చేయడంతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య సూచించారు. ఆదివారం తాండూరు పట్టణానికి చెందిన జై శ్రీరామ్ వాకింగ్ టీమ్ సభ్యులతో కలిసి పట్టణంలో ని సేయింట్ మర్ఫ్ హై స్కూల్ ప్రాంగణంలో యోగా, వాకింగ్ సభ్యులతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మన ఆరోగ్యం,ప్రశాంత కోసం రోజువారీ జీవనశైలి లో వాకింగ్ చేయడం అలవాటుగా మార్చుకోవాలి అన్నారు.ప్రతిరోజూ ఉదయం యోగా అలాగే వాకింగ్ చేయడం తో అనారోగ్య సమస్యలు దరి చేరయని ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. మంచి ఆరోగ్యం కోసం యోగా ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువు పట్టణ ప్రముఖులు, వ్యాపారారులు తదితరులు ఉన్నారు.

# అనారోగ్య బాధితుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**యాచారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** అనారోగ్య బాధితుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ అన్నారు. మేడిపల్లికి చెందిన సిందం నరసింహ, పొలమనే కలమ్మ, జక్కర్త వరమ్మ, అలంపల్లి మహేష్, జంపాల రాములు అనారోగ్యంతో ఉంటూ సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చొరవతో వారందరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కుల్ని సర్పంచ్ లబ్ధిదారులందరికీ అందజేశారు. అనారోగ్య బాధితులకు కార్పొరేట్ వైద్యం భారం కాకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటుందన్నారు. ఆపదలో ధైర్యం వహించేలా ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల ద్వారా అనారోగ్య బాధితులకు సీఎంఆర్ చెక్కులు సకాలంలో అందుతున్నాయన్నారు. అర్హులంతా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దింది మధుకర్ రెడ్డి, మండలం కాంగ్రెస్ అధ్యక్షులు మోటి శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి బాల్రాజ్, ముచ్చర్ల ప్రకాష్ ఆడాల శ్రీకాంత్, ఎరుకలి కృష్ణ, సిందం రవి తదితరులు ఉన్నారు.

# అక్షరాస్యతతో ఆత్మవిశ్వాసం

అమ్మలు అక్షరాలు నేర్చుకోవడం అభినందనీయం

డీపీఎం జయశ్రీ

బస్తేపూర్‌లో 'ఉల్లాస్––అమ్మకు అక్షర మాల' పరీక్షకు మహిళల హాజరు





**చేవెళ్ల సెప్టెంబరు 27(ప్రజా జ్యోతి):** అక్షర జ్ఞానం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని డీపీఎం జయశ్రీ అన్నారు. నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఉల్లాస్––అమ్మకు అక్షర మాల' కార్యక్రమం ద్వారా మహిళలు అక్షరాలు నేర్చుకోవడం అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రెండో విడతలో ఆదివారం అక్షరాస్యత పరీక్ష నిర్వహించారు. చేవెళ్ల మండలంలోని బస్తేపూర్ గ్రామంలో పరీక్ష కేంద్రాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని పరీక్ష రాశారు. అక్షరాలు నేర్చుకున్న అనంతరం పరీక్ష రాయడంతో వారిలో ఆనందం, ఆత్మవిశ్వాసం వ్యక్తమైంది.

**అక్షర జ్ఞానంతో సాధికారత**

మహిళలు చదవడం, రాయడం నేర్చుకోవడం వల్ల రోజువారీ జీవితంలో అవసరమైన సమాచారాన్ని స్వయంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని డీపీఎం జయశ్రీ తెలిపారు. ప్రతి మహిళ అక్షరాస్యత సాధించేలా 'ఉల్లాస్––అమ్మకు అక్షర మాల' కార్యక్రమాన్ని కొనసాగించాలని సూచించారు. ఇక్కా రెడ్డి గూడ గ్రామంలో కవిత ఆధ్వర్యంలో ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి, ఏటీఎం శ్రీనివాస్, సీసీ సాగర్, వీవోఏ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ 111 జయంతి కి ఘన నివాళులు

ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి** చిల్కానగర్ డివిజన్లోని చిలకానగర్ చౌరస్తాలో పద్మశాలి సంఘం అధ్యక్షులు సకినాల ప్రసాద్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు, తెలంగాణ ఉద్యమ మార్గదర్శి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భం గా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ చౌరస్తా లోని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, ఎమ్మెల్యే మంత్రి పదవులను సైతం త్యజించి ప్రజా ఉద్యమాలకు అంకితభావం తో సేవలందించారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.తెలంగాణ సమాజం కోసం బాపూజీ చూపిన మార్గం, ఆయన సేవా స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. సమాజం లో సమానత్వం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కార్యకర్తలే

**ప్రతి కార్యకర్త పార్టీ కోసం శ్రమించాలి**

**తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూరు,పెద్దేముల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :–** ప్రభుత్వం పేద సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను పార్టీ కార్యకర్తలే ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజు పెద్దేముల్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్ హాజరయ్యారు. ప్రత్యేకంగా అన్ని గ్రామాలలో నూతనంగా నియమించిన అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి నాయకులు ఎంత ముఖ్యమో, ఆ పార్టీకి కార్యకర్తలు కూడ అంతకంటే ముఖ్యమైన బలం బలగం అన్నారు.
కార్యకర్తలు పదవితో సంబంధం లేకుండా ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకోవలన్నారు.పదవిలో ఉన్న వారికంటే ప్రజల్లో మీకు ఎక్కువ ఆదరణ ఉంటుందన్నారు.
ప్రతి కార్యకర్త పార్టీ కోసం పడే కష్టం,బాధ నాకు బాగా తెలుసు అన్నారు.అందుకే మీ అందరినీ కలవాలని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు.పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి చేరేలా కార్యకర్తలు పని చేయాలన్నారు.గ్రామాల్లో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో మనం గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీని మరింత





బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతీ బూత్ స్థాయిలో మన కార్యకర్తలు చురుకుగా సమన్వయంతో పనిచేయాలన్నారు.

**గత పాలకులు ఎక్కువ అబద్ధాలు చెప్పారు**

మనం వాళ్ళలాగా చెప్పలేదు, చేసి చూయిస్తున్నాం అని దీమా వ్యక్తం చేశారు.రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రేషన్ కార్డులు, పెన్షన్ లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు ఋణమాఫీ,ఎంతో మంది నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం, పాఠశాలను బాగు చేసుకున్నామన్నారు.

గత పాలకులు కోట్పలి ప్రాజెక్ట్ ను 30 ఏళ్లలో ఎవ్వరు పట్టించుకోలేదని విమర్శించారు. తాండూరు ఎమ్మెల్యే గా బాధ్యత లు చేపట్టిన తదుపరి దాదాపు రూ 90 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో ఎస్ హెచ్ జి స్కూల్ కాంపౌండ్ వాల్స్, గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేశాం. పనులు జరుగుతున్నాయి. తాండూరులో ఏటీసీ సెంటర్, యాలాల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్, బషీరాబాద్ లో జూనియర్ కళాశాల మంజూరు చేశాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,పలు గ్రామాల సర్పంచ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే మేడ్చల్ లో (28న) జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి:** సోమవారం ఉదయం 10:00 గంటలకు మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద గల వైఎస్సార్ విగ్రహం నుండి మేడ్చల్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించనున్నాము.ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష ధోరణికి నిరసనగా, సర్ ప్రక్రియలో జరిగిన అక్రమాలపై ఏఐసీసీ,టీపీసీసీ,అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ భారీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నాము.
ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం...
ఓటు హక్కు పరిరక్షణ కోసం...
ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం...
మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి కోరారు.

# ఆదిభట్లలో 5 లక్షలు పలికిన గణనాథుడి లడ్డూ..

లడ్డూను కైవసం చేసుకున్న ఈసీ దేవగౌడ్
దేవుని ఆశీర్వాదం ప్రజలపై ఉండాలన్న దేవగౌడ్



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి:** ఆదిభట్లలో గణేష్ యూత్ ప్రతిష్ఠించిన గణనాథుడి లడ్డూను వేలం పాటలో, ఈసీ దేవగౌడ్ కైవసం చేసుకున్నాడు. ఆ యొక్క దేవుని ఆశీర్వాదం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఈసీ దేవగౌడ్ అన్నారు. జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్, 55వ డివిజన్ ఆదిభట్లలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ వేలంపాటలో రూ.5,01,000 పలికింది. హోరాహోరీగా సాగిన ఈ వేలం పాటలో స్థానికుడు ఈసీ దేవగౌడ్ ఈ లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దేవగౌడ్ ను ఘనంగా సన్మానించిన, గణేష్ యూత్ నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ సభ్యులు నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జ గణపయ్య దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
చేగూర్ లో హనుమాన్ యూత్ వినాయక నిమర్జనం..
రూ.2.30 లక్షలకు లడ్డూ సొంతం చేసుకున్న మంచన పల్లి నందు గౌడ్
చిన్న లడ్డు లక్ష రూపాయలకు సొంతం చేసుకున్న మంచనపల్లి శివంష్ గౌడ్
ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మాజీ ఎంపీపీలు దంపతులు మంచనపల్లి శివశంకర్ గౌడ్, ప్రియాంక గౌడ్





**కొత్తూరు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** బొజ్జ గణపయ్య దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, భక్తి శ్రద్ధలతో వినాయక ఉత్సవాలను వైభవంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి అభినందనలు అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండలం చేగురు గ్రామంలో హనుమాన్ సాయి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక మండపం దగ్గర వినాయక నిమజ్జన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఎంపీపీ శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ముగించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్న లడ్డూ వేలం వేయగా రెండు లక్షల 30 వేలకు మంచన్పల్లి నందు గౌడ్ సొంతం చేసుకున్నారు. అదేవిధంగా చిన్న లడ్డు లక్ష రూపాయలకు సొంతం చేసుకున్న మంచనపల్లి శివంష్ గౌడ్.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు దంపతులు శివశంకర్ గౌడ్ ప్రియాంక గౌడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎంతో ఆర్భాటంగా అట్టహాసంగా నిమర్జనం కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

# దండుమైలారంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన బిఆర్ఆర్ ఫౌండేషన్.!




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి:** పేద ప్రజల ఆరోగ్యంమే తమకు మధ్యమని, వారికి కావలసిన వైద్య సదుపాయాలు అందిస్తానని బురద రామ్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, దండుమైలారం గ్రామంలో బీఆర్ఆర్ ఫౌండేషన్, సాయి కీర్తన్ రెడ్డి లెగసీ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితులలో ఆరోగ్యానికి కాపాడుకోవాలంటే నిత్యం తినే ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని తెలిపారు. ఆహారపు అలవాట్లు మార్చుకున్నప్పుడు ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పయనీర్ ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో 360 మందికి సాధారణ చికిత్సలు, సాదూరం డా. ఎమ్మెస్ రెడ్డి, డాక్టర్ వినయ్ రెడ్డి నేతృత్వంలో 650 మందికి కంటి చికిత్స నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా కంటి ఆపరేషన్కు అయ్యే ఖర్చులు, ట్రాన్స్ పోర్ట్ తో సహా తనే భరిస్తానని బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రామ్ రెడ్డి తెలిపారు. తండ్రి బాటలో తనయురాలుగా బూడిద అక్షయ రెడ్డి కూడా సేవా భావం దృక్పథంతో ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు మంచి ఆరోగ్యం అలాగే రోడ్డు సేఫ్టీ అనే కార్యక్రమంతో మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మంగబలేష్ మాట్లాడుతూ... తన సొంత ఖర్చులతో మా గ్రామంలో ఇంత పెద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, మన గ్రామంలో ఎంతో మంది పేద ప్రజల ఆరోగ్యం కోసం తపిస్తున్న, బిఆర్ఆర్ ఫౌండేషన్ రామ్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు మా గ్రామం తరపున తెలియజేయడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల్ సబ్ రిజిస్టార్ ఆఫీస్ లో దొంగల దోపిడి,







**ఉప్పల్ సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి** డాక్యుమెంటు చేసినందుకు డాక్యుమెంట్ రైటర్స్ కు 500 నుండి 1000 రూపాయలు ఇస్తేసరిపోతుంది, ప్రతి డాక్యుమెంట్ కు 5000 వేల నుండి 8000 సబ్ రిజిస్ట్రార్కు లంచం ఇవ్వాలని వసూలు చేస్తున్న డాక్యుమెంట్ రైటర్స్ నా పేరు చెప్పి డాక్యుమెంట్ రైటర్సే డబ్బులు వసూలు చేస్తున్నారు ఒక్క రూపాయి కూడా నేను తీసుకోవడం లేదు అంటున్న సబ్ రిజిస్టర్ చిన్నచిన్న తప్పులు ఉన్న డాక్యుమెంట్లకు 50వేల నుండి రెండు లక్షల రూపాయల వరకు వసూలు వసూలు చేసిన ఈ డబ్బులన్నీ ఎవరికి చేరుతున్నాయి జిల్లా రిజిస్ట్రార్ కా? లేదంటే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ జి కా? "ఎన్ని ఫిర్యాదులు చేసిన ఐజి ఎందుకు పట్టించుకోవడం లేదు" ఇంత అవినీతిలో కూరుకపోయినా ఎవరు ఎందుకు పట్టించుకోవడం లేదు? ఐజి కుంభకర్ణుడిలా నిద్రపోతున్నారా?డాక్యుమెంట్ రైటర్స్ కు సబ్ రిజిస్టార్ ఆఫీస్ లోకి రాకూడదు అయినా వారిదే పెత్తనం సబ్ రిజిస్టార్ జిల్లా రిజిస్టర్ అండ దండలు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తుంది ప్రతి డాక్యుమెంట్ కు ఒక రేటు,ఈ విషయం తెలియనంత అమాయకులు కాదు పై అధికారులు ఎవ్వరి వాటాలు వారికి చేరు చున్నాయి పై అధికారులు అసమర్థులు అవినీతిపరులు అయితే కింది స్థాయి ఉద్యోగులు ఆడింది ఆట పాడింది పాట ఈ అవినీతిని అడ్డుకోకపోతే ఐజి ఆఫీస్ముందు తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ధర్నా చేస్తుంది భారీగా దోపిడీ జరుగుతుంటే తెలియనట్లు నటించటం కూడా నేరమే లైసెన్స్డ్ బెగ్గర్స్ గా వ్యవహరిస్తున్నారు త్వరలో ఈ అవినీతిపై కరపత్రాలు వాల్ పోస్టర్ లు వేసున్న తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ అమ్మకం దారులు కొనుగోలుదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎవ్వరు కూడా లంచాలు ఇవ్వద్దని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ కోరుతున్నది,డాక్యుమెంట్ చేసినందుకు 500 రూపాయలు నుండి వెయ్యి రూపాయలు ఇస్తే సరిపోతుంది, డాక్యుమెంటులో తప్పులు చేసేది కూడా డాక్యుమెంట్ రైటర్స్ వారు చేసిన తప్పుకు రెటిఫికేషన్ పేరుతో సబ్ రిజిస్ట్రార్ల వసూళ్లు. అదే డాక్యుమెంట్ ని లాయర్లతో కూడా చేయించుకోవచ్చు పరిస్థితి మారక పోతే ఒక లాయర్ ని పెట్టి డాక్యుమెంట్స్ మేమే చేపిస్తాము చిన్న చిన్న లోపాలు ఉంటే సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ చేయను అంటున్నారు అని స్టార్ట్ అవుతుంది బేరం బెదిరిపోయిన బాధితులు వేల రూపాయలు లేదా లక్షల రూపాయలు సమర్పించుకుంటున్నారు డాక్యుమెంట్ రైటర్స్ ను సబ్ రిజిస్టర్ ఆఫీస్ లోకి రాణిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ని హెచ్చరిస్తున్నాం,అవినీతిని నిరోధించలేని ఉన్నత అధికారులు రాజీనామా చేయాలి లేదంటే అవినీతి పై విచారణ చేయాలి,ప్రజలను పీడించి వారి చెమట చుక్కలతో సంపాదించిన డబ్బును దోచుకోవడం రాక్షసతత్వం అని ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారు

# ప్రశాంతంగా, విజయవంతంగా గణేష్ నిమజ్జనాలు

**సహకరించిన ప్రజలు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు**

**కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ ధన్యవాదాలు**





**ఉప్పల్,సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:**మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సాఫీగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యాయని ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలకు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గణేష్ నిమజ్జన ఏర్పాట్ల కోసం ఎంఎంసీ అధికారులు, సిబ్బంది 24 గంటలూ షిఫ్ట్‌ల వారీగా నిరంతరం విధులు నిర్వహించారని,అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరినీ కమిషనర్ అభినందించారు. గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయంతో ముందుకు సాగినట్లు తెలిపారు.నిమజ్జన రూట్లు, కేంద్రాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సుమారు 10,000 తాత్కాలిక విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసి, రాత్రి వేళల్లో కూడా తగినంత వెలుతురు ఉండేలా చర్యలు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు,నిమజ్జన రూట్లలో రహదారులపై ఏర్పడిన గుంతలను ఇంజినీరింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు పూడ్చడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త రోడ్లను ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. విగ్రహాల నిమజ్జన ప్రక్రియను సురక్షితంగా నిర్వహించేందుకు అవసరమైన మేరకు 134 క్రేన్లను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. అదే విధంగా నిమజ్జన రూట్లలో వాహనాలు, భక్తుల రాక పోకలకు ఇబ్బంది కలిగించే చెట్ల కొమ్మలను తొలగించేందుకు ప్రత్యేక వాహనాలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. భక్తులు, సిబ్బందికి సౌకర్యంగా ఉండేందుకు నిమజ్జన కేంద్రాల వద్ద 64 ప్రత్యేక మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నిమజ్జన కేంద్రాల వద్ద దోమల నియంత్రణ కోసంఎంటమాలజీ సిబ్బంది ఏ ఎల్ ఓ , ఫాగింగ్ ఆపరేషన్లను నిరంతరం నిర్వహించారని కమిషనర్ తెలిపారు. అలాగే నిమజ్జన కేంద్రాల వద్ద వీధి కుక్కల వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా వెటర్నరీ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.

**"పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి"**

నిమజ్జన సమయంలో భారీగా వ్యర్థాలు ఉత్పత్తి అయినప్పటికీ, పారిశుద్ధ్య సిబ్బంది నిరంతర పర్యవేక్షణతో నిమజ్జన కేంద్రాలు, రూట్లలో పరిశుభ్రతను కొనసాగించారని కమిషనర్ తెలిపారు. 1,356 మంది పారిశుద్ధ్య సిబ్బంది 24ఇ7 షిఫ్ట్‌లలో విధులు నిర్వహించి నిమజ్జన కార్యక్రమం విజయవంతం కావడానికి కీలకంగా పనిచేశారని వారిని అభినందించారు.అదేవిధంగా నిమజ్జన సమయంలో ఉత్పత్తయ్యే వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు 168 గణేష్ యాక్షన్ టీమ్స్ పనిచేశాయని తెలిపారు. సాధారణ రోజుల్లో వెలువడే వ్యర్థాలతో పోలిస్తే నిమజ్జన సమయంలో అదనంగా సుమారు 1,350 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అయినప్పటికీ, వాటిని సకాలంలో సేకరించి తరలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కమిషనర్ వివరించారు.నిమజ్జన కేంద్రాల ల్లో ఏర్పడిన పూల వ్యర్థాలను సైతం పర్యావరణహితంగా నిర్వహించేందుకు ఎంఎంసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పక్కా ఆర్గానిక్ సంస్థతో కలిసి నిమజ్జన కేంద్రాల్లో సేకరించిన పూల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి, వాటిని అగరుబత్తీలు, ధూప్ స్టిక్స్ వంటి ఉపయోగకరమైన ఉత్పత్తుల తయారీకి పునర్వినియోగించే ప్రక్రియకు పంపించినట్లు కమిషనర్ తెలిపారు. నిమజ్జన సమయం లో వెలువడే పూల వ్యర్థాలను ఇతర వ్యర్థాలతో కలపకుండా ప్రత్యేకంగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

39 నిమజ్జన కేంద్రాల్లో 70 వేలకు పైగా విగ్రహాల నిమజ్జనం ఎంఎంసీ పరిధిలో ఏర్పాటు చేసిన 39 నిమజ్జన కేంద్రాల్లో చిన్నా, పెద్దా విగ్రహాలు కలిపి 70 వేలకు పైగా గణేష్ విగ్రహాలు నిమజ్జనం జరిగినట్లు కమిషనర్ తెలిపారు. ఇంత భారీ స్థాయిలో నిమజ్జన కార్యక్రమం జరిగినప్పటికీ, అన్ని విభాగాల సమన్వయం తో కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించగలిగామని పేర్కొన్నారు.గణేష్ నిమజ్జన ఏర్పాట్లలో ఎంఎంసీ అధికారులతో కలిసి సమన్వయంతో విధులు నిర్వహించిన పోలీసు శాఖ, వాటర్ వర్క్స్ శాఖ, ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, హైడ్రా మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి కమిషనర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎంఎంసీ జోనల్ కమిషనర్లు, అదనపు కమిషనర్, చీఫ్ ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్లు నిమజ్జన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో సిబ్బందితో మమేకమై పనిచేశారని, వారి సమన్వయం, పర్యవేక్షణ నిమజ్జన కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకంగా నిలిచిందని కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ తెలిపారు.

"ప్రజలు, గణేష్ ఉత్సవ సమితులు, వివిధ ప్రభుత్వ శాఖలు, ఎంఎంసీ అధికారులు మరియు సిబ్బంది సమిష్టి సహకారంతోనే గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా సాఫీగా నిర్వహించగలిగాం. సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎంఎంసీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు" అని కమిషనర్ తెలిపారు.

# పాలమూరు, కాళేశ్వరం ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించాలి

**నిధులు సైతం కేటాయించాలి**

**తెలంగాణ బి.సి. సంక్షేమ సంఘం డిమాండ్**



**సోమాజిగూడ,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి)** పాలమూరు, కాళేశ్వరం ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించి, నిధులు కేటాయించాలని తెలంగాణ బి.సి. సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమాజిగూడ లోకి హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో నీళ్లు ఆంధ్రకు-కన్నీళ్లు తెలంగాణకు అనే అంశం పై తెలంగాణ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షుడు యెర్ర సత్యనారాయణ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రభుత్వ సలహాదారుడు వి. హనుమంతరావు, జల వనరుల సంగం మాజీ అధ్యక్షుడు వి. ప్రకాష్ తదితరులు అతిథులుగా హాజరై మాట్లాడారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించుకొని కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరించాలని కోరారు. విభజన చట్టంలో పాలమూరుకు ప్రత్యామ్నాయంగా ఆమోదించబడిన డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల, ప్రగతి కాళేశ్వరంగా రూపాంతరం చెందిందని, దానికి జాతీయ ప్రాజెక్టుగా ఆమోదించి నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్ర రుణ భారాన్ని విముక్తి చేయాలని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టును కూడా తక్షణమే ఆమోదించి, గత నాలుగు దశాబ్దాలుగా కృష్ణా నది జల సంబంధ దోపిడీని నివారించాలని డిమాండ్ చేశారు. ఇతర బిసి డిమాండ్లయిన ఉన్నత విద్యలో పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్, జనాభాలో ఓబిసి శాతం, కేంద్ర బడ్జెట్ ఫండింగ్‌లో ఉన్న 42% బిసి రిజర్వేషన్ల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని సమావేశం తీర్మానించింది. ప్రభుత్వ సలహాదారుడు వి హనుమంతరావు మాట్లాడుతూ జాతీయ హోదా కోసం జరిగే అన్ని పోరాటాలలో ముందు ఉంటానని జనగణన, ఓబిసి సాధన కోసం ఎంతవరకైనా తెగించి పోరాడుతామని తెలిపారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా జలదోపిడీ కొనసాగడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు హైదరాబాద్‌లో ఉన్న కెఆర్ఎంబి ని కూడా విజయవాడకు మార్చుకోవడమే కాకుండా, కనీసం నివేదికలు ఇవ్వకుండా ఈ మధ్య నీటి వాడకం కారణంగా బకాయిలు తీర్చాలని అడగడమేంటని అన్నారు. సకాలంలో కేంద్రం పాలమూరు-రంగారెడ్డి నీటి ప్రాజెక్టుకు సకాలం లో నిధులు ఇచ్చి ఉంటే ఈ దుస్థితి వచ్చేదా అని ప్రశ్నించారు. తెలంగాణ నీటి ప్రాజెక్టుల అమలులో నిరంతరం అభ్యంతరాలు చెబుతూ ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. 2010 లో పాలమూరు కు జాతీయ హోదా ఇచ్చి అంచనా పెంచి , ఇప్పటివరకు కేవలం మొదటి దశ కి 30,436 కోట్లు కేటాయించి, పట్టిసీమ ద్వారా 450 టిఎంసిల గోదావరి-కృష్ణా నదిని వాడుకుంటున్నరని అన్నారు. 2010 లో సి డబ్ల్యు సి ఆమోదించి ప్రాథమిక అంచనా 38,500 కోట్లు, రివైజ్డ్ అసెస్మెంట్ 80,190 కోట్లుగా ఆమోదించిన ప్రాణహిత-చేవెళ్ల ని 2017 లో కాళేశ్వరంగా ఆమోదించి ఈ రోజు వరకు జాతీయ హోదా, నిధులు ఇవ్వకపోవడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, మాస్ ఛైర్మన్ కటకం నర్సింగ్ రావు, నందగోపాల్, జక్కుల పాండు, వంశీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# జ్ఞాపకాల బడిలో పూర్వ విద్యార్థుల సందడి

**29 ఏళ్ల తర్వాత మళ్లీ ఒక్కచోట చేరిన 1996--97 పదవ తరగతి బ్యాచ్**

**గురువులను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేసిన పూర్వ విద్యార్థులు**




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** 29 ఏళ్ల క్రితం ఒకే తరగతి గదిలో కూర్చొని చదువుకున్న చిన్ననాటి స్నేహితులు,ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఒక్కచోట చేరారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సందడి చేశారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1996--97 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బుద్వేల్‌లోని ఎస్ఎన్ఆర్ బ్యాంకెట్ హాల్‌లో ఆత్మీయంగా జరిగింది.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాళ్లు ఉమాదేవి,సునీతలను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేయడంతో పాటు పాదాభివందనం చేసి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. గురువులను చూసిన విద్యార్థులు ఒక్కసారిగా పాఠశాల రోజుల జ్ఞాపకాల్లోకి వెళ్లిపోయారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాళ్లు ఉమాదేవి,సునీత మాట్లాడుతూ తమ వద్ద చదువుకున్న విద్యార్థులంతా 29 ఏళ్ల తర్వాత కూడా అదే ఆత్మీయతతో ఒక్కచోట చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.విద్యార్థులు ఎక్కడ ఉన్నా తమను గుర్తు పెట్టుకుని ఇంత ప్రేమతో సత్కరించడం జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు.అప్పట్లో తరగతి గదిలో అల్లరి చేస్తూ కనిపించిన విద్యార్థులు, నేడు బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఎదిగి తమ ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ విద్యార్థుల అభివృద్ధి, సంతోషమే ఉపాధ్యాయులకు నిజమైన గౌరవమని తెలిపారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల రోజుల్లో తమకు విద్యతో పాటు క్రమశిక్షణ,విలువలు నేర్పిన గురువులను జీవితాంతం మరచిపోలేమన్నారు. ఎన్నేళ్లు గడిచినా బాల్య స్నేహాలు,గురువులతో ఉన్న అనుబంధం చెక్కుచెదరలేదని పేర్కొన్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనం తమకు మళ్లీ బాల్యాన్ని గుర్తుచేసిందని హర్షం వ్యక్తం చేశారు.

# వర్తించే పథకం మరియు అర్హత నిబంధనల ప్రకారం సబ్సిడీ

**ఎలక్ట్రిక్ మొబిలిటీ పరిష్కారాలకు పెరుగుతున్న డిమాండ్**

MERCURY EV-TECH LIMITED

**సోమాజిగూడ,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి) :** మెర్క్యురీ ఈవీ టెక్ లిమిటెడ్ గత నాలుగు నెలల్లో 100 మంది కొత్త డీలర్లను నియమించడం ద్వారా భారతదేశం అంతటా తన పంపిణీ విస్తరణను మరియు మార్కెట్ ఉనికిని బలోపేతం చేసిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 2027 నాటికి మరో 200 మంది డీలర్లను చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బ్యాటరీతో నడిచే ఎలక్ట్రిక్ ద్విచక్ర మరియు త్రిచక్ర వాహనాలను మార్కెటింగ్ చేయడానికి కంపెనీ జిఈడిఏ నుండి అనుమతిని కూడా పొందిందన్నారు. దీనితో అర్హులైన వినియోగదారులు ప్రస్తుత పథకం కింద వర్తించే సబ్సిడీలకు అర్హులవుతారన్నారు. పెరుగుతున్న తయారీ సామర్థ్యాలు మరియు ఎలక్ట్రిక్ మొబిలిటీ పరిష్కారాలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా, తన పంపిణీ మౌలిక సదుపాయాలను పెంచుకోవాలనే లక్ష్యానికి ఈ డీలర్ నెట్‌వర్క్ విస్తరణ అనుగుణంగా ఉందన్నారు. వర్తించే పథకం మరియు అర్హతా నిబంధనల ప్రకారం, అర్హత కలిగిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు ఒక్కో వాహనానికి రూ12,000 సబ్సిడీని పొందవచ్చు, అయితే అర్హత కలిగిన ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాలు ఒక్కో వాహనానికి రూ48,000 సబ్సిడీని పొందవచ్చున్నారు.

# వార్షిక ప్రైస్ అడ్జస్ట్మెంట్ ను ప్రకటించిన డీఎచ్ఎల్ ఎక్స్ ప్రెస్



**సోమాజిగూడ,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి) :** అగ్రగామి అంతర్జాతీయ ఎక్స్ప్రెస్ సర్వీసెస్ ప్రొవైడర్ లో ఒకటైన డీఎచ్ఎల్ ఎక్స్ప్రెస్, ప్రైస్ అడ్జస్ట్మెంట్స్ ను ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇవి జనవరి 1, 2027 నుండి అమలులోకి వస్తాయని, భారతదేశంలో ఈ పెంపు 8.9 శాతం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వార్షిక ప్రైస్ అడ్జస్ట్మెంట్ మా కస్టమర్లు ఆశించే ఉన్నత స్థాయి సేవ మరియు విశ్వసనీయతను నిలబెట్టుకోవడంలో మాకు సహాయపడుతుందన్నారు. అలాగే మా గ్లోబల్ ఆపరేషన్స్ యొక్క స్థితిస్థాపకత మరియు మార్పులకు అనుగుణంగా మారే సామర్థ్యాన్ని బలోపేతం చేస్తూనే ఉంటామని డీఎచ్ఎల్ ఎక్స్ప్రెస్ దక్షిణ ఆసియా ఎస్వీపీ ఆర్ఎస్ సుబ్రమణ్యం అన్నారు. డీఎచ్ఎల్ ఎక్స్ప్రెస్ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, కరెన్సీ హెచ్చుతగ్గులు మరియు పరిశ్రమ నిర్దిష్ట వ్యయ పెరుగుదలలను పరిగణనలోకి తీసుకోవడానికి ప్రతి సంవత్సరం తన ధరలను సర్దుబాటు చేస్తుందన్నారు.

# హబ్సిగూడ శ్రీ వినాయక అసోసియేషన్ గణేష్ నిమర్జన వేడుకలు

**హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 1 నుంచి ట్యాంక్ బండ్ వరకు శోభాయాత్ర**

**ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి**

**శాలువతో సన్మానించిన నానాపురం శివరాజ్**



**ఉప్పల్,సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి:** హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 1 సాయిబాబా టెంపుల్ శ్రీ వినాయక అసోసియేషన్‌లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జనోత్సవం శోభాయాత్ర ఘనంగా జరిగింది. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం, ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ నానాపురం శివరాజ్ మాదిగ ఆయనకు శాలువా కప్పి ఆహ్వానించారు. గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు అందరినీ అలరించాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు కంది శ్రవణ్ రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం, డీజే చప్పుళ్ల మధ్య యువకులు కోలాహలంగా నృత్యం చేస్తూ గణనాథున్ని ఊరేగింపుగా ట్యాంక్ బండ్ వరకు తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గన్నారం విజయ్ కుమార్, రామాలయం ఛైర్మన్ చింతల బాబూరావ్, నానపురం జయ రాజ్, గుంటి వెంకటేష్, మనోహర్, నానపురం బాబూ రావు, ఉత్సవ కమిటీ సభ్యులు గుంటి సాయి, టింకు, మేకల శివ, వినోద్, సాయి ప్రసాద్, శరత్, తరుణ్ రాజ్, ఆశిష్ వర్ధన్, అవినాష్, నాగేష్, రింకు, చరణ్, పింటు, సోను తదితరులు పాల్గొన్నారు.

# జీవో 954తో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళా ఉద్యోగులకు అన్యాయం



**సోమాజిగూడ,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి) :** విద్యుత్ శాఖలో ఎస్సీఎస్టీ, ఓబీసీ, మహిళా ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వానికి తెలియజేసేందుకు నిరసన సభను నిర్వహిస్తున్నట్లు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరీ మనోహర్, డా. రమేష్ లు తెలిపారు. ఆదివారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. జీవో నెం, 954 ను ప్రవేశ పెట్టడం వల్ల విద్యుత్ శాఖలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళా ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలను వివరించారు. గతంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు అసంబద్ధమైన జీవోలను ప్రవేశ పెట్టి వాటిని కొనసాగిస్తూ నిమ్న వర్గాల ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తాము కేవలం మా ప్రయోజనాలే కాకుండా ఓబీసీ, మహిళా ఉద్యోగుల ప్రయోజనాలు ఏ విధంగా హరించబడుతున్నాయో ప్రభుత్వానికి వివరించనున్నామని తెలిపారు. ఈ నిరసన ధర్నకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కేటగిరీలలో ఉద్యోగాలు చేస్తున్న ఎస్సీ, ఎస్సీ, ఓబీసీ, మహిళా ఉద్యోగులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో అసోసియోషన్ సభ్యులు కృష్ణమూర్తి , రవీందర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై కత్తితో దాడి చేసిన యువకుడు అరెస్ట్

**వినాయక నిమజ్జన శోభాయాత్రలో విధులకు ఆటంకం -- ఇద్దరు పోలీసు సిబ్బందికి గాయాలు**

**పరిగి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిపై కత్తితో దాడి చేసిన యువకుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం, సెప్టెంబర్ 25న పరిగి మార్కెట్ రోడ్డులోని అయోధ్య సేన వినాయక మండపం నుంచి వివేకానంద విగ్రహం వరకు నిర్వహించిన వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా బందోబస్తు విధులు కొనసాగుతున్నాయి. అదే రోజు రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో అయోధ్య సేన వినాయక మండపం వద్ద అనేమోని తరుణ్ వంశీ యాదవ్ అనే వ్యక్తి మణి మరియు మరికొందరితో గొడవపడుతూ న్యూసెన్స్ చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అక్కడికి చేరుకున్న పోలీసులు అతడిని మందలించి వెళ్లిపోవాలని సూచించగా, మణిని చంపుతానంటూ బెదిరించి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. అనంతరం సెప్టెంబర్ 26న తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో వినాయక శోభాయాత్ర వివేకానంద విగ్రహం వద్దకు చేరుకున్న తర్వాత, శోభాయాత్రను మెయిన్ రోడ్డు వైపు పంపిస్తున్న సమయంలో తరుణ్ వంశీ యాదవ్ టీచర్స్ కాలనీ వైపు నుంచి వచ్చి ట్రాక్టర్ డ్రైవర్‌కు కత్తి చూపించి ట్రాక్టర్ తాళాలు లాక్కొని శోభాయాత్రను అడ్డుకున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో తన వద్ద ఉన్న కత్తితో మణిపై దాడి చేసేందుకు ప్రయత్నించగా, బందోబస్తులో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, పీసీ-6613 నర్సింలు అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో నిందితుడు హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులుపై కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించగా, తప్పించుకునే క్రమంలో ఆయన ఎడమ చేతి మణికట్టు పైభాగానికి స్వల్ప గాయం అయింది. అనంతరం పీసీ నర్సింలుపై కత్తితో దాడి చేసి ఆయన ఎడమ డొక్క భాగంలో గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు.
వెంటనే ఇతర పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. గాయపడిన పీసీ నర్సింలును పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు పరిగిలోనే చికిత్స పొందారు. హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిగి పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడు అనేమోని తరుణ్ వంశీ యాదవ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడులు చేయడం, బెదిరించడం, విధులకు ఆటంకం కలిగించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

-రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా??సిద్ధం.ఉజ్వల్ రెడ్డి

**జహీరాబాద్‌లో ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల ప్రచార ర్యాలీ**

**జహీరాబాద్ :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం శ్రామిక వర్గం, ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఆర్టీసీ యూనియన్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని ఘర్ ధాబా నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రచార ర్యాలీలో తెలంగాణ ఆర్టీసీ యూనియన్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొంతు రామ్మోహన్, ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల నూతన అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు

## రైల్వే ట్రాక్ పై యువతి మృతదేహం

**బషీరాబాద్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం తాండూరు - మంతటి రైల్వే స్టేషన్ మధ్యన కిలోమీటర్ నెంబర్ 66/5-3 వద్ద ట్రాక్ పై ఆదివారం యువతి మృతదేహాన్ని గుర్తించారు. రైల్వే పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. యాలాల మండలం బెన్నూర్ గ్రామానికి చెందిన చిలక సోనీ (20) గుర్తించి కేసు నమోదు చేసి మృతికి గల కారణాలపై రైల్వే పోలీసులు ఆరా తీస్తున్నారు.



# 46వ డివిజన్‌లో చెక్కుల పంపిణీ





**పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో లబ్ధిదారులకు రూ.79 వేల ఆర్థిక సహాయం**

**ఖమ్మం :** ఖమ్మం పేద, మధ్యతరగతి ప్రజలకు అనారోగ్య సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తుందని, ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ అన్నారు గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం, మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ స్వయంగా దరఖాస్తులు చేయించి మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను 46వ డివిజన్‌లోని లబ్ధిదారులకు వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు

**ఇద్దరు లబ్ధిదారులకు రూ.79 వేల చెక్కులు**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ లతో కలిసి మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారులబ్ధిదారులైన కేసోజు జితేందర్ కు రూ.60,000 మార్కపుడి సుజాత కు రూ.19,000/ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

**అనారోగ్యంతో చికిత్స పొందిన వారికి ఆర్థిక చేయూత**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందుతోందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న నేపథ్యంలో సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఈ సహాయం ఒక భరోసాగా నిలుస్తుందని అన్నారు.

**46వ డివిజన్ ప్రజలకు నిరంతర సహకారం**

46వ డివిజన్ పరిధిలో అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా స్వయంగా దరఖాస్తులు చేయించి, వాటి మంజూరుకు కృషి చేస్తున్నామని తెలిపారు ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

**ఖమ్మం నగరంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో ఖమ్మం నగరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి నగర ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ కాంగ్రెస్ నాయకులు తొగరు భాస్కర్, కాటం కొమురయ్య, దయ్యాల నాగేశ్వరరావు, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, గోనెల రవిశంకర్, కాటం యాదయ్య, ఎమ్మే రామకృష్ణ, గోనెల లక్ష్మణ్, చల్లా రమేష్, వట్టికూటి వీర ప్రసాద్, తుపాకుల మధు, వెలిశాల వెంకటేశ్వర్లు (చెంచు), కేసోజు వీరాచారి, ఎరకనబోయిన వెంకటేశ్వర్లు, మహమ్మద్ మస్తాన్, బైరోజు సంతోష్, కర్రె వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ చర్యలు దుర్మార్గం.

**ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కేంద్రం.**

**స్వతంత్ర వ్యవస్థల పరిరక్షణకు ఉద్యమిస్తాం.**

**రాజ్యాంగ విధ్వంసంపై దశలవారి ఆందోళనలకు పూనుకుంటాం.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**




**భద్రాద్రి కొత్తగూడెం** పాల్వంచ : కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగ విరుద్ధమైన, ఏకపక్ష పోకడలతో భారత ఎన్నికల వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం పాల్వంచ పార్టీ కార్యాలయం సీఆర్ భవన్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రధాన ఎన్నికల అధికారితో కుమ్మక్కై ప్రజాస్వామ్య వ్యవస్థల స్వయంప్రతిపత్తిని కాలరాస్తోందని మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘంలో తోటి కమిషనర్ల అభ్యంతరాలను సైతం లెక్కచేయకుండా జ్ఞానేష్ కుమార్ ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడటం బహిర్గతమైందని, ఈ ఉదంతం దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థలను కేంద్రం తమ చెప్పుచేతల్లో పెట్టుకుని ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకతను దెబ్బతీసే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పాలకుల అప్రజాస్వామిక, నిరంకుశ పోకడలను ఎండగడుతూ ఎన్నికల వ్యవస్థ, రాజ్యాంగ పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రజా ఆందోళనలకు పూనుకోనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సర్ రెడ్డి పుల్లారెడ్డి సలిగంటి శ్రీనివాస్ నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మూడ్ గణేష్, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, జి వీరస్వామి, భూక్యా దసురు, ఉప్పుశెట్టి రాహుల్, మండల పట్టణ కార్యదర్శులు డి సుధాకర్, కుమారి హనుమంతరావు, బాస శీను, బొప్పిశెట్టి సత్యనారాయణ ఉడత ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రెండు ద్వితీయ బహుమతులు, ఒక తృతీయ బహుమతి



**ఉప్పల్,సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:** తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలోమేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవ వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ పాల్గొన్నారు. ఐఏఎస్ ఫైజాన్ అహ్మద్ చేతుల మీదుగా మేడ్చల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో బహుమతులు సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ విద్యార్థులకు మెమెంటోలు సర్టిఫికెట్లు అందజేశారు.షార్ట్ ఫిలిం పోటీలలో ద్వితీయ బహుమతి సాధించిన సి.హెచ్. అఖిల, పి. దినేష్, బి. ప్రవీణ్లకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా పాటల పోటీలలో ద్వితీయ బహుమతి సాధించిన ఎస్. లక్ష్మి, బి. లావణ్య, దీపికలకు, అలాగే రీల్స్ పోటీలలో తృతీయ బహుమతి సాధించిన జి. షాడోనిక్స్, ఎస్. భరత్, బి. జస్వంత్లకు మెమెంటోలు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమానికి యువ టూరిజం క్లబ్ కన్వీనర్ డా. ఎన్. రాజశ్రీ, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్, పి.వి.ఎస్. విజయ్ కుమార్, రాజనీతి శాస్త్ర ఆచార్యులు, డా. పి. వెంకటేశ్వర్లు, చరిత్ర అధ్యాపకులు, యూత్ టూరిజం క్లబ్ మెంబర్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ అండ్ డి.ఆర్.డి.ఓ. సాంబశివరావు, డీఐఈఓ కిషన్, డీజీవో రేణుక, డిస్ట్రిక్ట్ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ దామోదర్, యల్ డి యం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యెన్కెపల్లి లో క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో వ్యక్తి మృతి

**మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు**




**మొయినాబాద్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** క్రికెట్ ఆడుతుండగా గుండెపోటు రావడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బంజారాహిల్స్‌కు చెందిన మహమ్మద్ నిజాముద్దీన్ (58) ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. ఆయన కుమారుడు సలీముద్దీన్ (38) హోటల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం ఉదయం సలీముద్దీన్ తన స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడేందుకు మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామ సమీపంలో ఉన్న మల్బ్యామ్ క్రికెట్ గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడుతుండగా మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆందోళనకు గురైన స్నేహితులు వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని భాస్కర్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు సలీముద్దీన్‌ను పరీక్షించగా, అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న మొయినాబాద్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి సంబంధించిన తదుపరి చర్యలను పోలీసులు చేపట్టారు,

## శ్రీకాంత్ గౌడ్ కూతురు జన్మదిన వేడుకలు ఘనంగా



**మోమిన్‌పేట్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామానికి చెందిన శ్రీకాంత్ గౌడ్ కూతురు జన్మదిన వేడుకలు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కలిసి చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు గ్రామ పెద్దలు, మండల స్థాయి నాయకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. చిన్నారి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఎదిగి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.జన్మదిన వేడుకల సందర్భంగా కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. బంధుమిత్రులు, గ్రామస్తుల సమక్షంలో వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంతో దేవాలయ పరిసరాల్లో సందడి నెలకొంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com